బాధితుడికి మాజీ మంత్రి పరామర్శ

చికిత్స పొందుతున్న నాగరాజుగౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, ఆగస్టు 19 : రేవల్లి మండలంలోని చీర్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వేముల నాగరాజు గౌడ్ అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని కేర్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం దవాఖానకు వెళ్లి నాగరాజు గౌడ్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

సీసీ నిఘాతో గ్రామం సురక్షితం

- కెమెరాలు ప్రారంభించిన అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్

సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్

ఆత్మకూరు, ఆగస్టు 19: గ్రామాల్లో సీసీ కెమోరాలు ఏర్పాటు చేసుకోవడంతో సురక్షితంగా ఉండవచ్చునని అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ అన్నారు. మండలంలోని ఆరెపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్‌రూంను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. 2లక్షలు వెచ్చించి ఆరెపల్లిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పీఏసీసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ కోటేశ్వర్, మాజీ సర్పంచ్ అదనపు ఎస్పీకి వివరించారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

అలంపూర్ కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అలంపూర్, ఆగస్టు 19 : హైదరాబాద్ కూకట్‌పల్లి కోర్టులో న్యాయవాది సంతోష్‌పై పోలీసులు ప్రవర్తించిన తీరును నిరసిస్తూ సోమవారం అలంపూర్ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

అనంతరం సంబంధిత పోలీసులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జడ్జికి వినతిపత్రం అందజేశారు.

అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ శిక్షణకు ఎంపికైన మాస్టర్

అయిజ, ఆగస్టు 19 : ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఝార్ఖండ్ రాజధాని రాంచీలో జరుగనున్న అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ శిక్షణకు అయిజ పట్టణ తైక్వాండో మాస్టర్ సుధీర్‌కుమార్ ఎంపికయ్యాడు. తెలంగాణ నుంచి 8 మంది మాస్టర్లు ఎంపిక కాగా, జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ పట్టణానికి చెందిన తైక్వాండో మాస్టర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం అయిజ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తైక్వాండో మాస్టర్లు శాలువాతో సన్మానించారు. సుధీర్‌కుమార్ అంతర్జాతీయ తైక్వాండో శిక్షణకు ఎంపిక కావడం గర్వకారణమని తైక్వాండో మాస్టర్ షేక్షావలి ఆచారి పేర్కొన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ధరూరు, ఆగస్టు 19 : మండలకేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్‌తో కలిసి ఫొటోగ్రాఫర్స్ డా గూరే లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కోశాధికారి శ్యామ్, ప్రధాన కార్యదర్శి రమేశ్, జిల్లా మీడియా ఇన్‌చార్జి గోవిందు, ఫొటోగ్రాఫర్లు రాజు, వెంకటేశ్, జయరామ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, ఆగస్టు 19 : ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు శాంతి రాజు,నియోజరవర్గ అధ్యక్షుడు రామకృష్ణ ఆ ధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను శాంతినగర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి ఫొటో గ్రాఫర్లు పూలమాలల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు రమేశ్‌కుమార్, జోసెఫ్, రవి, మున్నా, అంజి, చంద్ర, శ్రీను, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

కొత్తకోట,ఆగస్టు19 : పట్టణంలోని ఒకటో వార్డులో దర్గా ఆవరణలో సీసీ రోడ్డు పనులకు సోమవారం మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్ కొండారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈనెల 25వ తేదీన దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కావడంతో భక్తుల సౌకర్యార్థం నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఏఈ ప్రశాంత్, కౌన్సిలర్ రామ్మోహన్‌రెడ్డి, పద్మా అయ్యన్న, ఖాజామైనుద్దీన్, తిరుపతయ్య, వసీంఖాన్, వహిద్, దర్గా పీఠాధిపతులు మౌలానాఖాద్రి, ఫీర్ ఫాషాఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఏఈవోకు సన్మానం

ధరూరు, ఆగస్టు 19 : గ్రామంలో ఎనిమిదేండ్లుగా అన్నదాతలకు సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ఏఈవో నర్సింహను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండలంలోని నీలహాళ్లి గ్రామంలో రైతులకు సేవలు అందించి వ్యవసాయాభివృద్ధికి సహకరించిన ఆయనకు గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

సమన్వయంతో వ్యాధులను అరికట్టాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఆగస్టు 19 : జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రైవేట్, ప్రభుత్వ దవాఖానల వైద్యులతో సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డెంగీ, చికున్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు జిల్లాలో ఎక్కడ నమోదైన వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ దవాఖానల్లో పాజిటివ్ కేసులు నమోదైన వెంటనే జిల్లా వైద్యాధికారి వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేయాలని సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి పేరు, సెల్ నెంబర్, పూర్తి చిరునామా గ్రూపులో పెట్టాలన్నారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల జ్వరం సర్వే చేయడం, రక్త నమునాలు సేకరించి ల్యాబ్‌కు పంపడం చేయాలని సూచించారు. మున్సిపల్, వైద్య సిబ్బంది, అధికారులు పాజిటివ్ వచ్చిన ఇంటికి చేరుకొని దోమల వ్యాప్తి ఎక్కడి నుంచి జరుగుతుందో గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులను బయటికి పంపించి పైరాత్రియం పిచికారీ చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ దవాఖానలో నమోదైన పాజిటివ్ కేసులను జిల్లా వైద్య శాఖకు తెలియజేస్తే నివారణ చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. అన్ని ప్రైవేట్ దవాఖానల్లో వైద్య రేటును తెలిపే సూచిక బోర్డును ప్రవేశ ద్వారం వద్ద పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి జయచంద్రమోహన్, అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్లు, ప్రైవేట్ వైద్యులు తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలి

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ప్రజావాణి హాల్‌లో అదనపు కలెక్టర్ నగేశ్‌తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 18ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని సూచించారు. రైతురుణమాఫీ సమస్యలను తెలుసుకొని ఏవోలను నియమిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. వారికి కేటాయించిన మండల వ్యవసాయ కార్యాలయాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఆత్మకూర్‌కు వినయ్‌కుమార్, అమరచింతకు మల్లేశ్, మదనాపురానికి దామోదర్, కొత్తకోటకు ఎస్.కె మున్నా, వనపర్తికి కుర్మయ్య, ఖిల్లా ఘణపురానికి మల్లయ్య, రేవల్లికి ఎం.డీ ఫిరోజ్, గోపాల్‌పేటకు కరుణశ్రీ, పెద్దమందడికి సైదులు, పెబ్బేర్‌కు చంద్రమౌళి, శ్రీరంగాపురానికి చంద్రశేఖర్, పాన్‌గల్‌కు ఎం.డీ సాజిద్ రెహమాన్, వీపనగండ్లకు డాకేశ్వర్‌గౌడ్, చిన్నంబావికి సాయిరెడ్డిలను ఇన్‌చార్జీలుగా , వారికి సహాయకులుగా ఏవో, ఏఈవోలను అధికారులను నియమించారు.

సమావేశంలో వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, ఆగస్టు19: ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా తమ పరిధిలోనే ఉంటే వెంటనే పరిష్కరించా లని లేకపోతే వారికి తగిన సూచనలు ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 18ఫిర్యాదులు అందాయని చెప్పారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, డీఆర్‌డీవో రాంచందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలి : అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు

గద్వాల, ఆగస్టు19: 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు తాసీల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఓటరు జాబితాపై తాసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 జనవరి1 నాటికి 18 ఏండ్లు నిండే ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. నేటి నుంచి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఉంటుందని వచ్చే జనవరి6 వ తేదీ వరకు తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని తెలిపారు. షెడ్యూల్డ్ ప్రకారం కార్యచరణ చేసి ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలన్నారు. నేటి నుంచి అక్టోబర్ 18 వరకు ప్రత్యేకంగా ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. బూత్‌లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు చిరునామా మార్పు, తప్పులు సవరణ వంటి పనులు చేపట్టాలన్నారు. వచ్చే అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తారని తెలిపారు. వీటిపై సవరణలు అభ్యంతరాలకు నవంబర్ 28వరకు స్వీకరించి డిసెంబర్ 24లోగా పరిష్కరిస్తారని తెలిపారు. సమావేశంలో తాసీల్దార్లు, డిప్యూటీ తాసీల్దార్లు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

రూ.2లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలి

పాన్‌గల్,ఆగస్టు19: అర్హులైన రైతులకు తక్షణమే రూ.2లక్షల రుణమాఫీ చెల్లించాలని మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్య నాయుడు, బీఆర్ఎస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయక్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రూ.31వేలకోట్లతో రుణమాఫీ అని చెప్పి రూ.18వేలకోట్లతో సరిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కాంగ్రెస్ రైతులను మోసం చేసిందన్నారు. పూర్తిస్థాయిలో రూ.2లక్షల రుణమాఫీ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. అలివిగానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. రుణమాఫీ కానీ రైతుల పక్షాన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల్లోనే రూ.50వేల కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు. మండలంలోని భీమా, కేఎల్ఐ కాల్వల ద్వారా చివరి ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు చంద్రూనాయక్, నాగేశ్‌నాయుడు, కర్ణాకర్‌రెడ్డి, సుధాకర్‌నాయక్, వీరసాగర్, నర్సింహ, తిరుపత య్య, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మాజీ జెడ్పీటీసీ

ధరూరు, ఆగస్టు 19 : బైక్‌పై వెళ్తున్న కుటుంబం ప్రమాదానికి గురికావడంతో వారిని దవాఖానకు తరలించి మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు పద్మావెంకటేశ్వర్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. మాజీ జెడ్పీటీసీ గట్టు మండలంలోని ఓ కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో రాయపురం వద్ద బైక్‌పై వెళ్తున్న ఓ కుటుంబసభ్యులు అదుపుతప్పి కింద పడిపోయారు. ఆ సమయంలో ఆ దారిలో వెళ్తున్న మాజీ జెడ్పీటీసీ వారిచూసి తన కారులో గట్టు మండలంలోని దవాఖానకు తరలించి వైద్యులతో మాట్లాడి చికిత్స చేయించారు. దీంతో మాజా జెడ్పీటీసీ చేసిన సాయానికి స్థానికులు ఆమెకు అభినందనలు తెలిపారు.

విజేతలకు అభినందన

గద్వాల అర్బన్, ఆగస్టు 19 : క్రీడల అడ్డా..నడిగడ్డ ప్రాంతం అనే విధంగా అన్ని క్రీడా పోటీలో విజయం సాధించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో 35వ జాతీయ స్థాయి కరాటే , కుంగ్ ఫూ పోటీలో గెలుపొందిన 22మంది విద్యార్థులను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ పోటీలో 13మంది ప్రథమ స్థానం, నలుగురు ద్వితీయ స్థానం, ఐదుగురు తృతీయ స్థానాలలో విజయం సాధించి బ్లాక్‌బెల్ట్ సాధించారు. కార్యక్రమంలో వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 19 : పోడు భూముల హక్కుల పత్రాలను ఇవ్వాలని తెలంగాణ రైతాంగ సమితి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈ నెల 27,28 తేదీల్లో జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సమితి నాయకుడు డప్పుల వెంకటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాకవి జనజ్వాల రాజారాంప్రకాశ్, బాలయ్య, కుర్మన్న, బాలన్న తదితరులు ఉన్నారు.

చోరీ కేసులో నలుగురు రిమాండ్

వడ్డేపల్లి, ఆగస్టు 19 : మండలంలోని శాంతినగర్, జూలేకల్ స్టేజీ, అయిజ తదితర ప్రాంతాల్లో వారం కిందట చోరీకి పాల్పడిన విషయం విధితమే. ఈ కేసులో ఏపీ రాష్ట్రానికి చెందిన పూల దాసువర్ధన్ అలియాస్ ఏక్బాల్, రవికుమార్, కల్యాణ్, జాన్ అనే నలుగురు వ్యక్తులను శాంతినగర్ ఎస్సై సంతోష్ అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపర్చగా జడ్జి వారికి రిమాండ్ విధించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

వనపర్తి టౌన్, ఆగస్టు 19: వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్‌రెడ్డిని సాహితీ కళా వేదిక సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా కమాండేషన్ అవార్డు అందుకున్నందుకు శేఖర్‌రెడ్డిని సన్మానించినట్లు సాహితీ కళావేదిక నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కళా వేదిక ప్రతినిధులు సూర చంద్రశేఖ ర్‌రెడ్డి, బైరోజు చంద్రశేఖర్, రాములు, బండారు శ్రీనివాసులు, డాక్టర్ శ్యాంసుందర్ ఉన్నారు.

ఏవోగా బాధ్యతలు స్వీకరణ

ఉండవెల్లి, ఆగస్టు 19 : సాధారణ బదిలీల్లో భాగంగా ఉండవెల్లి ఏవోగా అనిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అలంపూర్ ఏవోగా విధులు నిర్వర్తించి ఉండవెల్లి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఏవో అనిత మాట్లాడుతూ రైతులకు పంటల సాగుతోపాటు రైతు రుణమాఫీపై ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావచ్చని సూచించారు.

అయిజలో దంచికొట్టిన వర్షం

- జలమయమైన డ్రైనేజీలు, కాలనీలు

అయిజ, ఆగస్టు 19 : అయిజ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు సాయంత్రం 4గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం దంచికొట్టింది. దీంతో అయిజ పట్టణంలోని పలు కాలనీలు వర్షం నీటితో జలమయమయ్యాయి. పీహెచ్‌సీ ఆవరణలోకి పెద్ద ఎత్తున్న వర్షం నీరు చేరడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు.పెద్దవాగు సమీపంలోని ప్రధాన రోడ్డుపై వర్షం నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. మడ్డిగుంత, ఒల్లూరుపేట, కాళమ్మపేట, రంగుపేట, భరత్‌నగర్, బుడగజంగాల కాలనీ తదితర కాలనీలు నీటితో చెరువులను తలపించాయి. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. మండలంలోని ఉత్తనూర్, భూంపురం, టీటీదొడ్డి, సింధనూర్, పులికల్, తుపత్రాల, మేడికొండ తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. అక్కడి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి.

బిజ్వారంలో భారీ వర్షం..

మల్దకల్, ఆగస్టు 19 : మండలంలోని బిజ్వారం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఐదు రోజులుగా ఎండ వేడిమికి తట్టుకొని ప్రజలకు వర్షంతో కొంత ఉపశమనం లభించింది. బిజ్వారం– గద్వాల అర్‌అండ్‌బీ రోడ్డు వర్షం నీరు నిల్వడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అయిజలోని కాలనీలో నిలిచిన వర్షం నీరు

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

రక్షాబంధన్ వేడుకల్లో బాలసదన్ చిన్నారులతో కలెక్టర్

వనపర్తిలో కలెక్టర్‌కు రాఖీ కడుతున్న మాతాజీ

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఆగస్టు 19 : అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగను సోమవారం జోగులాంబగద్వాల, వనపర్తి జిల్లాల్లో వివిధ మండలాల్లో ప్రజలు ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. తమ సోదరులకు రాఖీలు కట్టి, మిఠాయి తినిపించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందజేశారు. వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఈశ్వరీబాయి బ్రహ్మకుమారీలు, సరస్వతి శిశుమందిర్ పాఠశాల మాతాజీలు, చిన్నారులు రక్షాబంధన్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డికి తన సోదరి విజయలక్ష్మి రాఖీ కట్టి ఆశీర్వదించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాలసదన్ చిన్నారులు బేటిబచావో...బేటీ పడావో పేరుమీద తయారు చేసిన ప్రత్యేక సురక్షా బంధన్ రాఖీలను కలెక్టర్ సంతోష్‌కు కట్టి చిన్నారులు కలెక్టర్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తోట శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలకు బాలసదనం చిన్నారులు,మహిళలు రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలో మహిళలు మా పెద్దన్నయ్య అంటూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరులో అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్‌కు దవాఖాన పారిశుధ్య కార్మికులు రాఖీలు కట్టారు. అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులు సామూహిక రక్షా బంధన్ వేడుకలు నిర్వహించుకున్నారు.

జోగులాంబ గద్వాల ఎస్పీకి రాఖీ కడుతున్న చిన్నారులు

అదనపు ఎస్పీ, సీఐ, ఎస్సైకు రాఖీ కడుతున్న దవాఖాన పారిశుధ్య కార్మికులు

పోలీస్ ప్రజావాణికి 5 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఆగస్టు 19 : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 5 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ చెప్పారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలు విని వాటి సత్వర పరిష్కారం కోసం ఆయా స్టేషన్‌ల సీఐ, ఎస్సైలతో ఫోన్ ద్వారా సమస్యల పరిస్థితులను అడిగి సూచనలు చేశారు.

స్వయం ఉపాధి కోసం ఉచిత శిక్షణ

వనపర్తి టౌన్, ఆగస్టు 19 : స్వయం ఉపాధి పొందేందుకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మూడునెలలపాటు శిక్షణ ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపికైన వారికి రూ.4వేల స్కాలర్‌షిప్‌తోపాటు మూడునెలలు శిక్షణ ఉంటుందని రామసుబ్బారెడ్డి తెలిపారు. దరఖాస్తు కోసం ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలని, వయస్సు 18–25 ఏండ్ల లోపు ఉండాలని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఏడాది ఆదాయం రూ.5లక్షల లోపు ఉండాలని, దరఖాస్తు ఈ నెల 24వ తేదీ వరకు www.tgbcstudycircle. cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కోర్సులు వాషింగ్ మిషన్, రిఫ్రిజిరేటర్, డిష్‌వాషర్, ఎయిర్ కండిషన్ రిఫెయిర్, గ్యాస్ చేజింగ్, మైక్రోవివ్ ఫోన్, వాటర్ ప్యూరిఫైడ్, బేసిక్ హెచ్ఏ రిఫెయిర్ అండ్ ఇన్‌స్టాలేషన్ తదితర కోర్సులు ఉంటాయని చెప్పారు. ఇతర వివరాలకు 9908999400 నెంబర్‌కు సంప్రదించాలని రామసుబ్బారెడ్డి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు

వడ్డేపల్లి, ఆగస్టు 19 : మూడో విడుతలో రుణమాఫీ విషయంలో సమస్యలను ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని రైతులు వినియోగించుకోవాలని ఏవో రాధ తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల, పేర్లు తప్పుగా ఉన్నందున, పాస్‌బుక్ నెంబర్లు లేని తదితర కారణాలతో రుణమాఫీ పొందని రైతులు వ్యవసాయ కార్యాలయానికి వచ్చి సమస్యలను తెలియజేయాలని సూచించారు.

మానవత్వం చాటు